## క్లుప్తంగా

### పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పాల్ విజయ్‌కుమార్



**చిలకలూరిపేట:** కాంగ్రెస్ పార్టీ నాయకుడు, చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన గద్దం పాల్ విజయ్‌కుమార్ పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నుంచి నియామక పత్రం అందుకున్నట్లు విజయ్‌కుమార్ తెలిపారు. తనను పదవిలో నియమించడంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్‌గాంధీ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఘనంగా అభ్యుదయ ఉపాధ్యాయ మండలి వార్షికోత్సవం

**చిలకలూరిపేటటౌన్:** అభ్యుదయ ఉపాధ్యాయ మండలి 34వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పెన్షనర్స్ హాలులో నిర్వహించిన ఈ సభకు మండలి అధ్యక్షులు తంగేళ్ల సుధాకర హరిప్రసాద్ అధ్యక్షత వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఈ ఏడాది ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనం, జ్ఞాపికల్ని అందించారు. అనంతరం సమాజ సేవకులు చుక్క విన్సెంనెట్ పాల్‌తో పాటు విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి కోటి సుబ్బారావు, ఉపాధ్యక్షులు కనుమూరి జాషువా, లంకా ఆదినారాయణరెడ్డి, బొప్పూడి వెంకటేశ్వర్లు, సుగంధరావు, అబ్బురాజు తిమ్మరుసు, ఎస్.భాస్కరరెడ్డి పాల్గొని మాట్లాడారు.

### బియ్యం స్వాధీనం

**రొంపిచర్ల:** మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామంలోని ఓ గృహంలో నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన 27 బస్తాల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. బియ్యాన్ని పట్టుకొని గృహానికి చెందిన వి.శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.అశోక్ తెలిపారు.

### కోతుల స్వైర విహారం.. ఇద్దరికి గాయాలు

**నరసరావుపేట:** స్థానిక అరండల్‌పేటలో నివాసం ఉంటున్న విజయ్‌కుమార్, బండారు మాధవిలపై శనివారం కోతులు దాడి చేశాయి. ఈ దాడిలో మాధవి చేతి మణికట్టు తెగిపోయింది. వెంటనే ఆమెకు స్థానిక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించారు. కాగా, ఇటీవల కోతుల దాడి నుంచి తప్పించుకోబోయి కింద పడి 19వ వార్డుకి చెందిన మరో మహిళ గాయపడింది. వరవకట్ట, ప్రకాష్‌నగర్, అరండల్‌పేటలో విపరీతంగా కోతులు సంచరిస్తున్నాయి. వీటి నుంచి తమను రక్షించాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.


### ఉచిత యోగ శిక్షణ శిబిరం

**నరసరావుపేట ఈస్ట్:** శ్రీవేంకటేశ్వర యోగ సేవాకేంద్రం నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణ శిబిరం ఆదివారం నుంచి ప్రారంభించినట్లు ఉపబోధక యోగా గురువు జల్లి శ్రీనివాసరావు తెలిపారు. బరంపేటలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం ఆవరణలోని శ్రీసీతారామ కళ్యాణ మండపంలో ప్రతిరోజు ఉదయం 5 నుంచి 7గంటల వరకు 28రోజుల పాటు యోగ శిక్షణ ఉంటుందని వివరించారు. వివరాలకు 9247191553లో సంప్రదించాలని కోరారు.

### వరద బాధితులకు అండగా నిలవాలి

**నరసరావుపేట:** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. రొంపిచర్ల శాఖ నుంచి సేకరించిన రూ.29,500 వేలతో పాటు జిల్లా వ్యాప్తంగా విరాళంగా సేకరించిన రూ.94,500 కలిపి మొత్తం రూ.1.24 లక్షలు ఆదివారం పార్టీ పీపుల్స్ రిలీఫ్‌ఫండ్‌కు జమ చేశామన్నారు. పార్టీ కార్యాలయంలో విజయ్‌కుమార్ ఆదివారం మాట్లాడారు. నాయకులు సిలార్ మసూద్, మస్తాన్ వలి, సుభాష్ చంద్రబోస్, ఆంజనేయులు ఉన్నారు.

### చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



**నరసరావుపేట రూరల్:** ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడిని ఈనెల 4వ తేదీన కోటప్పకొండ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రూరల్ ఎస్ఐ సిహెచ్.కిషోర్ అక్కడకు చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న వృద్ధుడిని ఏరియా వైద్యశాలలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం వృద్ధుడు మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలిసిన వారు రూరల్ పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

# దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా..



రెడ్డినగర్‌లోని మండపంలో గణనాథుడికి పూజలు



చిలకలూరిపేట షరాఫ్ బజారులో పూజలందుకుంటున్న గోల్డెన్ వినాయకుడు



యడ్లపాడు స్టేజీ సెంటర్‌లో గణనాథునికి పూజలు

**వినుకొండ(నూజెండ్ల):** వినాయక చవితి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. భారీ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో మోటార్ వెహికల్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మెయిన్ బజారులో రంగనాయక స్వామి దేవాలయం, గమిడి ఆంజనేయస్వామి దేవాలయం, విష్ణుకుండినగర్, గాయత్రి నగర్‌లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఏడు రోజుల పాటు పూజల అనంతరం నిమజ్జనానికి భక్తులు ఏర్పాటు చేశారు. అలాగే నూజెండ్ల మండలం, వినుకొండ రూరల్ మండలంలోని పలు గ్రామాలోల వినాయక చవితి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చవితి పందిళ్లలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

**చిలకలూరిపేటలో..**

**చిలకలూరిపేట:** వినాయక చవితి పండుగను

**వాడవాడలా వినాయక చవితి వేడుకలు**

ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏటా పండుగను పురస్కరించుకొని షరాఫ్‌బజార్, చలివేంద్రబజారు, తవ్వా బాపనయ్య వీధి, గాంధీపేట, మార్కెట్ సెంటర్, సుబ్బయ్యతోట, పండరీపురం, పురుషోత్తమపట్నం తదితర చోట్ల భారీ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయటం ఆనవాయితీ. షరాఫ్‌బజారులో లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన గోల్డెన్ వినాయకుడితో పాటు చలివేంద్రబజారు తదితర చోట్ల ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**భారీ మట్టి గణపతికి ప్రత్యేక పూజలు**


**నాదెండ్ల:** యడ్లపాడు మండలంలోని దింతెనపాడులో పర్యావరణ హితమైన ఏడడుగుల ఎత్తైన మట్టి గణపతిని ప్రతిష్ఠించారు. 15వ వార్షికోత్సవం సందర్భంగా యువత మట్టితో తయారు చేసిన లంబోదరుడిని రూ.26 వేలు వెచ్చించి తెప్పించారు. మండల కేంద్రమైన యడ్లపాడులో స్టేజీ సెంటర్‌లో భారీ గణనాథుని వద్ద మహిళలు పెద్ద ఎత్తున వ్రతాలు, పూజలు నిర్వహించారు.

**శావల్యాపురంలో..**

**శావల్యాపురం:** మండలంలో అన్నీ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మట్టి ప్రతిమలు వివిధ రకాల పత్రితో చిన్నారులు పెద్దలు పూజకార్యాక్రమాలు నిర్వహించారు. వినాయక విగ్రహాలను పూలమాలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. శావల్యాపురంలో ఆర్యవైశ్య వీధిలో వినాయక విగ్రహ 10వ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించారు.

**గణనాథునికి ప్రత్యేక పూజలు**

**నాదెండ్ల:** ప్రతి పూజలో తొలి నివేదన అందుకునే గణనాథుడు ఊరూ వాడా కొలువుదీరాడు. వినాయక చతుర్దశిని పురస్కరించుకుని శనివారం పూజలందుకున్నాడు. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గణపవరంలోని కోదండ రామాలయంలో మట్టి వినాయకుడిని ఏర్పాటు చేశారు. గణపవరం నుంచి నాదెండ్ల వెళ్లే డొంక రోడ్డులో కొలువైయున్న నందికుంట విఘ్నేశ్వర స్వామి ఆలయంలో గణపతి పూజకు పెద్ద సంఖ్యలో భక్తులు బారులు



టెలిఫోన్ ఎక్ఛేంజ్ సమీపంలోని క్షీరసాగర శ్రీఅమృత మహావీర గణపతి

తీరారు. తొలిరోజు శనివారం పూజల అనంతరం సాయంత్రం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి నిమజ్జనం చేశారు. నాదెండ్ల గ్రామ ఎన్ఆర్ఐల ఆధ్వర్యంలో నాదెండ్ల శాలివాహన సేవా సంఘం ఆధ్వర్యంలో అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేశారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గణపవరం కుప్పగంజివాగు సమీపంలోని లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**అత్యంత వైభవంగా..**

**బొల్లాపల్లి:** వినాయక్ చవితి వేడుకలు మండలంలో సంప్రదాయబద్ధంగా, అత్యంత వేడుకగా శనివారం నిర్వహించారు. ఊరూర వినాయక విగ్రహాలను మండపాలతో ఏర్పాటు చేసి పూజలు చేశారు. విఘ్నగణపతి విఘ్నాలు తొలగించాలని గ్రామాల్లో ప్రజలు గణనాథునికి పూజలు చేశారు.

**ఈపూరులో..**

**ఈపూరు:** మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు రెండో రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వనికుంట, ఈపూరు, ముప్పాళ్ల, కొచ్చర్ల, కొండ్రముట్ల గ్రామాలతో పాటు పలుగ్రామాల్లో భారీ విగ్రహాలు ఏర్పాటు

### వైభవంగా గణపతి నవరాత్రులు

**నరసరావుపేట ఈస్ట్:** వినాయక చవితి పర్వదినాన్ని శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన వీధులతో పాటు పలు కూడళ్లలో చవితి పందిర్లు వేసి గణనాథుడి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. టెలిఫోన్ ఎక్ఛేంజ్ సమీపంలో యంగ్‌స్టర్స్ హెల్పింగ్ సర్వీసెస్ ట్రస్ట్, శ్రీమహావీర గణపతి ఉత్సవ కమిటీ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని క్షీరసాగర శ్రీఅమృత మహావీర గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కాకుమాను బజారులో శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామ్ పరివార్ అభయ గణపతి భారీ విగ్రహం భక్తులను ఆకట్టు



కాకుమాను బజార్‌లోని రామ్ పరివార్ అభయ గణపతి

కుంటున్నది. ఒక చేతిలో ధనుస్సు, మరో చేతితో రామభక్త హనుమాన్‌కు అభయ ఇస్తున్న గణనాథుడి భారీ విగ్రహం చూపరులలో భక్తి భావం నింపుతున్నది.

చేసి చవితి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.

**ఘనంగా ప్రారంభమైన ఉత్సవాలు**

**రొంపిచర్ల:** మండలంలో అన్ని గ్రామాలలోని ప్రధాన వీధుల్లో వందకు పైగా పందిళ్లు వేసి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండలంలోని విప్పర్లలో వేంచేసి ఉన్న గంగాపార్వతీ సమేత వల్ల



నాదెండ్లలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు



సంతగుడిపాడు బ్యాంక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద చిన్నారుల సందడి



శావల్యాపురంలో వినాయక చవితి పూజల్లో పాల్గొన్న విగ్రహ దాత



బొల్లాపల్లిలో పూజలందుకుంటున్న గణనాథుడు

భేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం ఊరేగింపులో భాగంగా కేరళ సంప్రదాయ వాయిద్య నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మండలంలోని సంతగుడిపాడులో అత్యధికంగా 10 విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు.

### ఘనంగా చవితి వేడుకలు

**నరసరావుపేట రూరల్:** వినాయకచవితి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. వినాయక ఆలయాల్లో శనివారం రద్దీ నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని పూజలు జరిపారు. ఉదయాన్నే పత్రిని సేకరించి మట్టి వినాయకులను ఇంటిలో ప్రతిష్ఠించి కుటుంబసమేతంగా పూజల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో వాడవాడలా మండపాలను ఏర్పాటుచేసి గణనాథుడి ప్రతిమలకు పూజ నిర్వహించారు. మూడు అడుగుల నుంచి 15 అడుగుల విగ్రహాల వరకు మండపాల్లో ఏర్పాటుచేశారు. గణనాథుడికి విశేష అలంకరణలు చేసి పూజలు జరిపారు. శనివారం, ఆదివారం మండపాల్లో నిర్వహించిన పూజల్లో పలువురు దంపతులు పాల్గొన్నారు. రెడ్డినగర్‌లోని అభయాంజనేయస్వామి ఆలయం సమీపంలో భారీ మండపం ఏర్పాటు చేసి 13అడుగుల గణనాథుడిని ప్రతిష్ఠించి పూజలు జరిపారు. రెడ్డినగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా వినాయక మండపాన్ని ఏర్పాటుచేస్తున్నారు. పోస్టల్ కాలనీలోని సాయితిరుమల అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద నిర్వహించిన పూజల్లో అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.



పోస్టల్‌కాలనీలోని సాయితిరుమల అపార్ట్‌మెంట్‌లో పూజలందుకుంటున్న గణనాథుడు



గమిడి ఆంజనేయస్వామి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం



రొంపిచర్లలో వినాయకుడి ఊరేగింపు



వనికుంటలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద భక్తులు



గణపవరంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి పూజలు



టీబీ స్ట్రీట్‌లో శివపార్వతులతో వినాయక విగ్రహం

## దేశప్రగతికి తొలిమెట్టు అక్షరాస్యతే..

**చిలకలూరిపేటటౌన్:** ఒక వ్యక్తి, ప్రాంతం ఏదైనా ప్రగతి సాధించాలంటే అందుకు తొలిమెట్టు అక్షరాస్యతే అని వైఎంసీఏ అధ్యక్షులు కె.రామమోహన్‌రావు చెప్పారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఆదివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దేశాభివృద్ధికి అక్షరాస్యత ఆవశ్యకత తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్



అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్లీడర్ దాసరి చిట్టిబాబు, సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, జేవీవీ జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, హాస్టల్ వార్డెన్ అంకమ్మరాజు పాల్గొన్నారు.

## అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**అమరావతి:** ప్రపంచంలోనే చారిత్రాత్మక శైవ క్షేత్రం అమరావతిలో మౌలిక సదుపాయాలు లేక యాత్రికులు, గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి.రవిబాబు అన్నారు. ఆదివారం కామ్రేడ్ తల్లం బ్రహ్మయ్య స్మారక భవనంలో నిర్వహించిన పార్టీ అమరావతి శాఖ మహా సభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఈ సభకు కామ్రేడ్ ఏసయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ.. శాశ్వత డ్రెయినేజీ సౌకర్యం, సురక్షితమైన ఫిల్టర్ చేసిన మంచి నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అమరావతి గ్రామ ప్రజల సమస్యలను అధ్యయనం చేసి, పరిష్కారం కోసం చర్చించడం జరిగిందన్నారు. అమరావతిని ఆహ్లాదకరమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా కమిటీ సభ్యురాలు జి.మల్లేశ్వరి మాట్లాడుతూ అగస్టీన్, పల్లోటి కాలేజీ, ఆర్‌వీవీఎన్ ధాన్య కటక కళాశాలల విద్యార్థినులను ఆకతాయిలు ఇబ్బంది పెడు



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

తున్నారని, పోలీస్‌లు చర్యలు తీసుకోవాలని మహాసభలో తీర్మానించినట్లు ఆమె తెలిపారు. పార్టీ సీనియర్ కామ్రేడ్ షేక్ నాగుల మీరా జెండాను ఆవిష్కరించారు. శృంగారపాటి రాజకుమార్, ఎం.సుబ్రహ్మణ్యం, సీహెచ్ మురహరి, ఎస్కే రఫీ, తుడుం కృష్ణ, ఎస్డీ మోహిద్దీన్ వలీ, పలు అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఐకానిక్ టీచర్ అవార్డు ప్రదానం

**పెదకూరపాడు:** ఉత్తమ విద్యా బోధనతో అత్యుత్తమ భావితరాలను రూపుదిద్దే ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో ఇచ్చే ఇండియన్ ఐకానిక్ టీచర్ అవార్డుకు పెదకూరపాడు విజయ విహార్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నోముల కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆదివారం గుంటూరులో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్ మురుగుడు శ్రీహరి, కన్నా మాస్టార్ చేతుల మీదుగా కోటేశ్వరరావు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాస్టార్‌కి పాఠశాల సెక్రటరీ కె.శ్రీకాంత్, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.



అవార్డును అందుకుంటున్న నోముల కోటేశ్వరరావు

### కొనసాగుతున్న వర్షాలు

**రొంపిచర్ల:** మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం కూడా వర్షం పడింది. మండల కేంద్రమైన రొంపిచర్లలో ఆదివారం ఉదయానికి 11.2 ఎం.ఎం. వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురుస్తున్నాయి. అలాగే నరసరావుపేట డివిజన్‌లో 87.4 ఎం.ఎం. వర్షపాతం నమోదు కాగా సగటున 8.74 ఎం.ఎం. వర్షపాతం నమోదైంది. యడ్లపాడు 1.4, చిలకలూరిపేట 10.4, ఈపూరు 7.8, నరసరావుపేట 8.8, నాదెండ్ల 11.2, నూజెండ్ల 2.6, శావల్యాపురం 7.0, వినుకొండ 6.8, బొల్లాపల్లి 8.2 ఎం.ఎం. వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

### మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఇంట్లో చోరీ

**వెల్దుర్తి:** మండలంలోని గొట్టిపాళ్ల గ్రామంలో శనివారం అర్ధరాత్రి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నాయకుడు పల్లపాటి గురుబ్రహ్మం ఇంట్లో చోరీ జరిగింది. ఎవరూ లేని సమయంలో ఇంటి తలుపులు పగలకొట్టి రూ.2 లక్షల విలువైన వస్తువులు దొంగతనం చేశారు. బంధువులు గురుబ్రహ్మంకు విషయం తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఎం.సత్యనారాయణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వాషింగ్ మిషన్, ఫ్రిడ్జ్, ఏసీ, ఇలా విలువైన వస్తువులను దొంగిలించారని, వాటి విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు.

### నేడు అవధాన కళాకేళి

**నరసరావుపేట ఈస్ట్:** అవధాన పురస్కారాల ప్రదానం, అవధాన కళాకేళి సోమవారం నిర్వహించనున్నట్లు శ్రీనరసరావుపేట కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పొన్నపాటి ఈశ్వరరెడ్డి ఆదివారం తెలిపారు. శ్రీశృంగేరి శంకరమఠంలోని శ్రీభారతీ తీర్థమహాస్వామి ప్రాంగణంలో సోమవారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీకొప్పరపు కవుల కళాపీఠం, శ్రీనరసరావుపేట కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో కళాపీఠం 22వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమాలలో భాగంగా ద్విభాషా శతావధాని పాలడుగు శ్రీచరణ్ అష్టావధాన ప్రక్రియ నిర్వహిస్తారని వివరించారు. అలాగే కొప్పరపు సీతారామప్రసాదరాయ కవి శత జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అవధాన పండితులు మాడుగుల నాగఫణిశర్మ, పాలపర్తి శ్యామలానందప్రసాద్, బులుసు అపర్ణ, కడిమెళ్ల వరప్రసాద్ తదితరులను పురస్కారాలతో సత్కరించనున్నట్లు వెల్లడించారు. తెలుగు భాషాభిమానులు, కళాకారులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

**నరసరావుపేట రూరల్:** రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ కె.నాగేశ్వరరావు హెచ్చరించారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు మంచి ప్రవర్తన కలిగి సమాజానికి ఉపయోగపడేలా జీవించాలని కోరారు. ప్రజా శాంతికి విఘాతం కలిగిస్తూ, అసాంఘిక కార్యక్రమాలకు నిర్వహిస్తే తీవ్ర చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదన్నారు. రౌడీషీటర్లపై గట్టి నిఘా కొనసాగుతుందని తెలిపారు. వినాయక చవితిని పురస్కరించుకొని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పీ కె.నాగేశ్వరరావు

ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ఊరేగింపులు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఉత్సవ కమిటి ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కోరారు.

### విద్యార్థినికి ఆర్థిక సహాయం

**నరసరావుపేట ఈస్ట్:** ఇంజినీరింగ్ విద్యార్థిని కాసా ఉదయలక్ష్మికి బొల్లు రాజేశ్వరి కృష్ణారావు చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించింది. ఎన్‌జీఓ కాలనీలోని ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణవేణి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఆమెకు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బి.వి.కృష్ణారావు, బొల్లు వెంకటేశ్వర్లు, కోమటినేని నాసరయ్య, మర్లపాటి రామకృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థినికి ఆర్థిక సహాయం అందిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు